ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 15
సంచిక : 91
పేజీలు : 3

శుక్రవారం, నవంబర్ 28, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లా

### -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్..




**టీ మీడియా, నవంబర్ 27 ,భద్రాద్రి కొత్తగూడెం:** బాల్యవివాహాలు లేని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా తీర్చిదిద్దాలని, జిల్లాలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. గురువారం జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల

మిగతా 3లో



# 50ఏళ్లుగా కబ్జాకోరల్లో 800 ఎకరాలు

- మంత్రి పొంగులేటి చొరవతో విముక్తి
- రూ.378 కోట్ల విలువైనది స్వాధీనం



3లో...

## మహబూబ్ పట్నం ఎన్నికపై

# హైకోర్టు స్టే

**టీ మీడియా, నవంబర్ 27 ,మహబూబాబాద్:** జిల్లా మహబూబ్ పట్నం పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డు స్థానాలు ఎలా రిజర్వ్ చేశారంటూ హైకోర్టు న్యాయమూర్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఉన్న ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఒకటే వార్డులో ఉంటే, మిగతా వార్డు సభ్యులను ఎలా ఎంపిక చేస్తారని హైకోర్టు ధర్మాసనం నిలదీసింది. కాగా, జిల్లాలోని కేసముద్రం మండలం మహమూద్పట్నంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లో విచిత్రం చోటుచేసుకుంది.ఈ గ్రామంలో మూడు ఎస్టీ కుటుంబాలకు చెందిన ఏడుగురు ఓటర్లుండగా, వారికి సర్పంచ్తో పాటు మూడు వార్డులు కేటాయించారు. దీంతో రిజర్వేషన్లు మార్చాలని గ్రామానికి చెందిన మిట్టగుడుపుల యాకూబ్, కాసోజు శ్రీకాంతాచారి, సిలువేరు లింగయ్య, పోలు నాగయ్య, విజయ్, వెంకటమల్లు తదితరులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మహమూద్పట్నం గ్రామ పంచాయతీ నుంచి తండాలను వేరు చేసి కొత్త జీపీలు ఏర్పాటు చేసిన అనంతరం గ్రామంలో 576 ఓట్లు ఉన్నట్లు వారు తెలిపారు.199 మంది ఎస్సీలు, 358 మంది బీసీలు, 13 మంది ఓసీలు, ఏడుగురు ఎస్టీలు ఓటు హక్కును కలిగి ఉన్నారని, అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించడంతో సర్పంచ్ స్థానంతో పాటు 3 వార్డులు దక్కాయి. అయితే రెండు కుటుంబాలకు చెందిన వారు సమీప బంధువులు కాగా, ఎవరు ఏ పదవులకు, ఏ పార్టీ నుంచి పోటీచేస్తారో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. దీనిపై హైకోర్టు పై విధంగా స్పందించింది.




# తెల్లం వర్సెస్ పోదెం



## అభ్యర్థి ఎంపికలో అసమ్మతులు

**టీ మీడియా, నవంబర్ 27 ,భద్రాచలం :** భద్రాచలం కాంగ్రెస్లో విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం మేజరు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక విషయంలో తనదే నిర్ణయం అనేలా దూకుడుగా వ్యవహరిస్తుండటంతో మాజీ ఎమ్మెల్యే, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య వర్గీయులు అసంతృప్తితో రగిలిపోతున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. పొదెం వీరయ్య ప్రస్తుతం భద్రాచలంలో అందుబాటులో లేకపోవడంతో శుక్రవారం చర్చించి నిర్ణయం తీసుకుందామని పేర్కొన్నప్పటికీ ఎమ్మెల్యే వర్గీయులే తుది నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా పేర్కొంటూ నామినేషన్ సైతం దాఖలు చేయడం పట్టణంలో చర్చనీయంశమైంది.తీవ్ర అసంతృప్తిలో ఉన్న పొదెం వీరయ్య వర్గీయులు శుక్రవారం వీరయ్యతో చర్చించి ప్రస్తుతం నామినేషన్ వేసిన అభ్యర్థికి మద్దతు ఇవ్వడమా లేక కొత్తగా మరో అభ్యర్థితో నామినేషన్ దాఖలు చేయడమా అనేది నిర్ణయం తీసుకునేందుకు వేచి చూస్తున్నారు. ఎమ్మెల్యే వర్గీయుల తరపున నామినేషన్ దాఖలు చేసిన వ్యక్తితో సైతం కీలక నేతలు ఎవరు లేరని, ఏకపక్ష నిర్ణయం తీసుకుని దానిని పార్టీ నిర్ణయంగా చెప్పడం సమంజసం కాదంటున్నట్లు సమాచారం.గురువారం ఉదయం ఎమ్మెల్యే ఇంట్లో సైతం కాంగ్రెస్ వర్గీయుల

మిగతా 3లో



# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకురాలు లావణ్య

**టీ మీడియా, నవంబర్ 26, భద్రాద్రి కొత్తగూడెం** :మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ కొనసాగుతున్నాయో లేదో తెలుసుకునేందుకు గురువారం ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య అశ్వాపురం మండలంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రాంచంద్రపురం, మొండికుంట, నెల్లిపాక, మల్లిమడుగు, అశ్వాపురం, తురవారిగూడెం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యయ పరిశీలకురాలు అభ్యర్థులు సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలు, జతపరచిన అఫిడవిట్లు, ఖర్చుల వివరాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిస్థితులను పరిశీలించారు.వ్యయ పరిశీలకులు లావణ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు.అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించినట్లు అయితే గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆమె తెలిపారు.గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆమె సూచించారు.సర్పంచ్,వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని



అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నగదు తరలింపు పై దృష్టి సారించాలి

**-ఎంపీడీవో సంకీర్త్**

**టీ మీడియా, నవంబర్ 27 ,పినపాక:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా అక్రమంగా నగదు తరలింపు పై ప్రత్యేక దృష్టి సారించాలని సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. గురువారం పినపాక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్ఎస్టి ప్రదీప్ రెడ్డి, ఎఫ్ఎస్టి నరేష్ కు పలు సూచనలు సలహాలు చేశారు. 50 వేలకు మించి నగదు తరలింపు చేసే వారిని గుర్తించాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు ప్రలోభాలకు లోను కాకుండా చూసే బాధ్యత ప్రతి అధికారి పై ఉందన్నారు. చెక్ పోస్ట్ కేంద్రాల వద్ద 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

**-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**టీ మీడియా, నవంబర్ 27 ,కోదాడ:** కోదాడ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో మునగాల మండలం, నేలమర్రి బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మాజీ ఎంపీటీసీ కన్మత రెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. బీఆర్ఎస్ నాయకులు గుడిపూడి లక్ష్మయ్య, లక్ష్మీ నారాయణ ,గుడిపూడి రాములు, సైదులు చిలకమర్రి మదనాచారి, జలగం కృష్ణయ్య, బచ్చల కూరి సోములు, గుడిపూడి రామచంద్రయ్య , వెంకన్న, బత్తిని లక్ష్మీ నారాయణ, రామపంగు వెంకన్న , పుట్ట వెంకన్న,నలబోలు వీరారెడ్డిలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నేలమర్రి గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ రెడ్డి పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రానికి చేరిన ఎన్నికల పరిశీలకులు

**టీ మీడియా, నవంబర్ 27 , భద్రాద్రి కొత్తగూడెం :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు సాధారణ పరిశీలకులుగా సర్వేశ్వర్ రెడ్డి, వ్యయ పరిశీలకులు లావణ్య నియమించబడ్డారు. ఈ నేపథ్యంలో వారు గురువారం జిల్లా కేంద్రానికి చేరుకుని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, అబ్జర్వర్‌లకు పూల మొక్కను అందించారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

## బ్రాహ్మణపల్లి కాంగ్రెస్సర్పంచ్ అభ్యర్థి కనకతాం



**టీ మీడియా, నవంబర్ 27 , బోనకల్** :మండలం బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సీపీఐ బలపరిచిన మధిర శ్రీనిధి విద్యాసంస్థల అధినేత ఈది అనిల్ కుమార్ నెహ్రూ సతీమణి అయిన ఈది కనకతార స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో నామినేషన్ వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దప్రోలు సైదులు గారు,మాజీ సర్పంచ్ లు గాదె నరోత్తం రెడ్డి గారు,దామాల బాబు గారు,మాజీ ఎంపీటీసీ కొంగర రామారావు ,సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గంగసాని రాఘవరావు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.




## మిథ్య కమిషన్ గా రాష్ట్ర విద్యా కమిషన్ టిపిటిఎఫ్

**టి మీడియా ,నవంబర్ 27 ,ఇనుగుర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఓ మిథ్య గా మారిందని ఈ మేరకు ఆకునూరి మురళి నేతృత్వంలోని కమిషన్ విద్యారంగ డెవలప్ కోసం ప్రభుత్వానికి చేసిన సూచనలు అర్థరహితంగా ఉన్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలాష్టి రమేష్ అన్నారు.టి పి టి ఎఫ్ ఇనుగుర్తి మండల కమిటీ సమావేశం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కదిరె ప్రభాకర్ అధ్యక్షతన ఎంపీపీఎస్ చిన్న ముప్పారంలో గురువారం జరిగింది.దీనికి రమేష్ హాజరై మాట్లాడుతూ..4235 (23%) ప్రాథమిక బడుల్లో ఒక్కరే ఉపాధ్యాయుడు బోధించడం నమోదు చేసి,విద్యా ప్రమాణాల సాధనకు ఇదే కీలకమైన అవరోధమని ఎందుకు సూచించలేదని నిలదీశారు.మండలానికి 7 స్కూల్స్(3తెలంగాణ పబ్లిక్ స్కూల్స్,4తెలంగాణ ఫౌండేషన్ స్కూల్స్ ) ఏర్పాటు చేస్తే మిగతా స్కూల్స్ మూసివేస్తారా అని ప్రశ్నించారు.కామన్ స్కూల్ విధాన ఏర్పాటు ద్వారానే సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఒకే చోట 1500 మంది విద్యార్థులతో కేంద్రీకృత పాఠశాలల ఏర్పాటు చేస్తే విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగు పడతాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇది బ్యూరోక్రాట్స్ కమిషన్ తప్ప పేద ప్రజల విద్య గురించి ఆలోచించే విద్యా వేత్తల కమిషన్ కాదని రుజువు చేసుకుందన్నారు. కార్యక్రమంలో మండల టి పి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కదిరి ప్రభాకర్,శైలజ, సాగర్,మల్లయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సిపిఎం అభ్యర్థిగా మందడపు లక్ష్మి



**టీ మీడియా, నవంబర్ 27 , మధిర:** సిపిఎం మధిర మండలం మల్లారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కామ్రేడ్ మందడపు లక్ష్మిపేరును ఖరారు చేస్తున్నట్లు సిపిఎం మధిర మండల కార్యదర్శి మంద సైదులు మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర రావు ఈరోజు జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. మల్లారం గ్రామంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిస్వార్థ రాజకీయాలతో ప్రజలకు సేవలు అందిస్తున్న కామ్రేడ్ మందరపు ఉపేంద్ర రావు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు మందడపు లక్ష్మీ పేరును గ్రామస్తులంతా ఆదరిస్తారని భావించి నిర్ణయిస్తున్నట్లు తెలియజేశారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ , ఎడ్యుక్వెస్ట్ పోటీలు



**టీ మీడియా, నవంబర్ 27 ముదిగొండ :** మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ , ఎడ్యుక్వెస్ట్ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ లక్ష్మీపురం పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మైత్రి ప్రారంభించారు. ఒలంపియాడ్ సీనియర్స్ జడ్పీహెచ్ఎస్ ముదిగొండ పాఠశాలకు చెందిన రెహాన్ , జూనియర్స్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ బాణాపురం పాఠశాలకు చెందిన ధనుష్ ఎడ్యుక్వెస్ట్ పోటీల్లో సీనియర్స్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ మాదాపురం పాఠశాలకు చెందిన లాస్య ప్రియ, జూనియర్స్ విభాగంలో జెడ్పిహెచ్ఎస్ బాణాపురం కు చెందిన ధనుష్ విజేతలుగా నిలిచారు. కేజీబీవీ సీనియర్స్ జూనియర్స్ విభాగంలో సాయి శ్రీ , మనోహరి ,సాహితి , శ్రీలత పాల్గొని బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ప్రభుత్వ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు రమణ, డా.అక్రమ్ జడ్జీలుగా వ్యవహరించారు. కుమారి అక్షిత(6వ .తరగతి)నృత్యం సభి కులను అలరించింది.

## 50 ఏళ్లుగా కబ్జాకోరల్లో 800 ఎకరాలు

**టీ మీడియా, నవంబర్ 26, ప్రత్యేక ప్రతినిధి :** ఖమ్మం జిల్లాలో ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్? ప్రాజెక్టు కాల్వల కోసం సేకరించిన భూములు అవి. ఆ భూములు అన్నీ రాజకీయ నేతల అండతో దోచుకున్నారు. కబ్జాదారులు కొన్నేళ్లుగా ఫలసాయమూ పొందుతున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో ఇప్పుడు నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికార యంత్రాంగం నాటి దస్త్రాల బూజు దులిపింది.ఖమ్మం జిల్లాలో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే సుమారు 800 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే రూ.378 కోట్ల విలువైన 420.08 ఎకరాలను స్వాధీనం చేసుకుంది. అయితే ఇందులో 299.08 ఎకరాలు ఖమ్మం నగరం సమీపంలోని పోలేపల్లి గ్రామంలోనే ఉన్నాయి. నేలకొండపల్లిలో 47, ముత్తగూడెం 35, మద్దులపల్లిలో 24, ఏదులాపురంలో 10, తిరుమలాయపాలెం (గ్రామకంఠం)లో 3, బారుగూడెంలో 2 ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**కాంక్రీటు కరకట్ట నిర్మాణానికి కదలడంతో**

ఖమ్మం జిల్లాలో నాగార్జునసాగర్? ప్రాజెక్టు (ఎన్నెస్పీ) కాల్వలు తవ్వి, మట్టి కట్టలు నిర్మించడానికి 1968లో రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం భూములను సేకరించింది. కాల్వ నిర్మాణం పూర్తయ్యాక మట్టి తవ్విన ప్రాంతాల్లోని గుంతలను కొందరు పూడ్చివేసి సేద్యపు భూమిగా మార్చుకున్నారు. పట్టా పాసుపుస్తకాలు సైతం పొందారు. స్థిరాస్తి వ్యాపారం ఊపందుకోవడంతో ఇళ్ల స్థలాలుగా విక్రయించడానికి సన్నద్ధం అవుతున్నారు. మరోపక్క, మున్నేరు వరదలతో నదికి ఇరువైపులా ఉన్న ఖమ్మం నగరం, ఏదులాపురం పట్టణ ప్రజలు ఏటా ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి ఇరువైపులా కాంక్రీటు కరకట్ట(రిటేనింగ్? వాల్?) నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రైవేటు భూములను సేకరించనున్నారు. ఆ భూములు కోల్పోతున్న వారికి పోలేపల్లిలో స్థలాలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఎన్నెస్పీ స్థలాల ఆక్రమణపై విచారణకు మంత్రి పొంగులేటి ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్? అనుదీప్? దురిశెట్టి సారథ్యంలో అదనపు కలెక్టర్? శ్రీనివాసరెడ్డి, మంత్రి ఓఎస్డీ రమేశ్?, నీటి పారుదల శాఖ ఈఈ రమేశ్‌రెడ్డి, అర్బన్ రూరల్ తహసీల్దార్లు రంగంలోకి దిగారు.

## బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లా

నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని కావున ప్రజలు యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను మనం భద్రాద్రి జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు.బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి, దాంట్లో ఉన్న కఠినతరమైన సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. ఎవరైనా ఈ చట్టాన్ని అధిగమించి బాల్యవివాహాలు చేసినట్లయితే జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు .బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు. డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ తుకారం రాథోడ్ ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,షీ టీం ఎస్సై రమాదేవి, ఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్ రావు, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, డైరెక్టర్ పోపూరి హరి ప్రసాద్ రావు, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పంచాయతీ సెక్రటరీ వంశీకృష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, 1098 కోఆర్డినేటర్ సందీప్, యూనిట్, ఉమెన్ హబ్ బాధ్యులు రూప , పాల్గొన్నారు.

## తెల్లం వర్సెస్ పోదెం

సమావేశం జరగ్గా పొదెం వీరయ్య వర్గీయులను ఆహ్వానించలేదు. ఎమ్మెల్యేనే సొంత నిర్ణయం తీసుకుని దానిని పార్టీ నిర్ణయంగా ప్రకటించి హడావుడిగా నామినేషన్ దాఖలు చేయడం సమంజసం కాదని, ఈ విషయాన్ని డీసీసీ, పీసీసీ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అలాగే బీఆర్ఎస్ తరపున బలమైన అభ్యర్థిని నిలబెట్టగా, తమ పార్టీ తరపున అందరి అంగీకారం లేకుండానే ఏకపక్ష నిర్ణయం తీసుకుని అభ్యర్థిని బరిలో ఎలా నిలుపుతారని తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. పొదెం వీరయ్య తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా నడుచుకుంటామని కాంగ్రెస్‌లోని సీనియర్ నాయకులు, పొదెం వీరయ్య వర్గీయులు పేర్కొంటున్నారు.